కర్నూలు | నంద్యాల
వార్త
14 డిసెంబర్ 2025 ఆదివారం పేజీలు 4

## స్థానిక సంస్థలు ఎన్నికలను.. బహిష్కరిస్తాం

**ఆదోని క్రైమ్ డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
ఆదోని పెద్ద హరివాణం మండలంలో తమ గ్రామాలను విలీనం చేసే ప్రక్రియను నిలిపివేయాలని లేనియెడల స్థానిక సంస్థలు స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని సర్పంచ్ ఎంపీటీసీలు ప్రకటించారు శనివారం ఆదోనిలోనే రెడ్డి భవన్ లో 16 గ్రామాల ఎంపిటిసి సర్పంచులు సమావేశం లో తీర్మానించారు ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ నరేంద్ర రెడ్డి,మాదిరే సర్పంచ్ నారాయణ, డానాపురం సర్పంచ్ చంద్రశేఖర్ టిడిపి నాయకుడు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడారు పెద్ద హరివనం మండలంలో మదిర, కడి తోట, జీహోసలి, గనేకల్లు, బసాపురం, నారాయణపురం, చాగి, డానాపురం, సంతే కొల్లూరు,చిన్న హరివనం, నాగనాథన్ హళ్లి, తదితర 16 గ్రామాలు విలీనం జరిగితే రాక పోకలకు ఇబ్బంది పడాల్సి వస్తుంది అన్నారు ముందు నుంచి ఉన్నామన్నారు అధికారులకు వినతి పత్రాలు ఇస్తూనే ఉన్నామన్నారు అయినా తమ విన్నపాన్ని పట్టించుకోని పక్షంలో రాజకీయ పార్టీలు కచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను నిలపడం కానీ జరగనివ్వమని ఎన్నికలను బహిష్కరిస్తామన్నారు త్వరలోనే టిడిపి ఇన్చార్జి మీనాక్షి నాయుడు విన్నవిస్తామన్నారు అంతేకాకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు సీఎం చంద్రబాబు దృష్టికి తమ సమస్యను విన్నవించేందుకు అమరావతికి వెళ్తామన్నారు నాయకులు కారమంచప్ప, రాముడు, షేక్షావలి, మధుర వీరేష్,దానపురం ఈరన్న, రామకృష్ణారెడ్డి, రఘునాథ్ రెడ్డి, గోవిందు, తదితరులు ఉన్నారు



# ఇటుక బట్టీ.. కొల్లగొట్టి..!



- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న.. బట్టీలు
- నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
- నోటీసులతో సరిపెట్టి బదిలీపై వెళ్లిపోతున్న అధికారులు
- మైనింగ్ అధికారులు ఏక్కడ..?
- చోద్యం చూస్తున్న అధికారులు



జిల్లా వ్యాప్తంగా పట్టణ శివారు, మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా బట్టీలు నిర్వహిస్తున్నారు. గత కొన్ని నెలల క్రితం నందవరం మండల పరిధిలోని హాలహర్వి గ్రామ సమీపంలో మట్టి ని తవ్వుకోని ఇటుకల బట్టీలకు పెద్ద ఎత్తున తరలించినట్లు అధికారుల తనిఖీలతో బట్టబయిలు అయింది. ఈ మట్టి తవ్వకాలకు అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి కి లక్షల్లో ముడుపులు ముట్టచెప్పి మట్టి తవ్వకాలు జరిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.



• వివరాలు 2లో

**కర్నూలు డిసెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి :**
వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకు వినియోగిస్తే నాలా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వ్యాపారులు పన్నుల చెల్లింపును పట్టించుకోవడం లేదు. కాలుష్య నియంత్రణ, భూగర్భ జల వనరులు, పంచాయతీలు, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కొందరు ఏలాంటి అనుమతులు లేకుండానే వ్యాపారులు సాగిస్తున్నారు. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ చెరువులు, వాగులు, ప్రభుత్వ స్థలాల నుంచి ఇటుకలకు అవసరమైన మట్టిని సేకరిస్తున్నట్లు సమాచారం.ప్రభుత్వానికి ఏలాంటి...

### రూ.5కోట్లతో దేవదాయ శాఖ..
## ధార్మిక భవనం ప్రారంభం

**శ్రీశైలం ప్రాజెక్టు డిసెంబర్ 13, ప్రభాతవార్త :**
ఐదు కోట్ల రూపాయల వ్యయంతో కర్నూల్ లో ఏపీ దేవదాయ శాఖ ధార్మిక భవనాన్ని నూతనంగా శనివారం నాడు ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగా ధార్మిక భవనాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈ భవన నిర్మాణం స్వామివారి నిధులతో నిర్మించడం జరిగింది. ఈ భవన నిర్మాణం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టడంతో మంత్రి, ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేశారు.నిర్మాణ పనుల్లో శ్రీశైల దేవస్థానం కు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్ రంగప్రసాద్ విధులు పట్ల అంకితభావంతో పనిచేయడంతో వారిని అభినందిస్తూ మంత్రి చేతుల మీదుగా ఏఈని సాలువ, పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. భవన నిర్మాణంలో ఇంజనీర్లు కీలక పాత్ర పోషించడం జరుగుతుందని మంత్రి వ్యాఖ్యానించారు.



## ఆత్మకూరులో గంజాయి.. ముఠా అరెస్ట్

: ఒరిస్సా రాష్ట్రం నుంచి దిగుమతి ..
: ఇద్దరిని అరెస్ట్ చేసిన ఆత్మకూరు పోలీసులు





**ఆత్మకూరు డిసెంబర్13 ప్రభాతవార్త**
నంద్యాల జిల్లా ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో గంజాయి ముఠాను ఆత్మకూరు పోలీసులు అరెస్టు చేశారు . శనివారం డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు నుంచి 3కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఆత్మకూరు డిఎస్పి ఆర్ రామంజి నాయక్ ఈ సందర్భంగా ఈమేరకు ఆత్మకూరు డీఏస్పీ రామాంజి నాయక్ మీడియా సమావేశంలో గంజాయి రవాణా విషయాలను వెల్లడించారు. కొత్తపల్లి మండలానికి చెందిన పుల్లయ్య, మరో వ్యక్తి శ్రీరాములు అనుమానాస్పదంగా మోటర్ బైక్ పై నంద్యాల వైపు వెళుతుండగా సీఐ డి.రాము ముందస్తు సమాచారం మేరకు పట్టణ శివారులో అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా 3కేజీల గంజాయి లభించింది. ఈమేరకు విచారించగా నిందితుడు పుల్లయ్య ఒరిస్సా రాష్ట్రం నుంచి గంజాయి తెచ్చి ఆత్మకూరు, కొత్తపల్లి, నంద్యాల ప్రాంతాల తోపాటు తెలంగాణ రాష్ట్రంలోని సోమశిల హైదరాబాదు నగరాలలో గంజాయి విక్రయిస్తున్నట్లు తేలింది. దీంతో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు డిఎస్పీ రామాంజి నాయక్ తెలిపారు. నిందితుల వద్ద గంజాయి తోపాటు రెండు సెల్ ఫోన్లు, మోటర్ బైక్ స్వాధీనం చేసుకున్నారు. గంజాయి నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సీఐ రాము, ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి ని పోలీసు సిబ్బందిని డి.ఎస్.పి ఆర్ రామంజి నాయక్ అభినందించారు.

## కర్నూలు మెడికల్ సిటీగా మారనుంది

: మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్


**కర్నూలు హాస్పిటల్ డిసెంబర్ 13 ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు నగరం మెడికల్ సిటీగా అభివృద్ధి చెందుతోందని మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. బుధవారపేటలో నూతనంగా నిర్మించిన బ్రెయిన్ అండ్ స్పైన్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. రాయలసీమతో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా రోగులు కర్నూలుకు చికిత్స కోసం వస్తున్నారని తెలిపారు. కర్నూలులో ఆధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ డా. చంద్రశేఖర్ పేర్కొన్నారు.



## చరిత్రలో మరచిపోలేని నాయకుడు.. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి..

: సిద్ధాంతాలు.. విలువలతో రాజకీయం చేసిన మహనీయుడు..!
: ప్రపంచదేశాలకు దీటుగా,భారత దేశం అభివృద్ధికి పాటుపడ్డారు.
: రహదారులు, ఐటి,పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు అందించారు.





**నంద్యాల డిసెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి :**
ప్రపంచదేశాలకు దీటుగా భారతదేశం అభివృద్ధికి పాటుపడి చరిత్రలో మరచిపోలేని నాయకులు భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి అని వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు.అటల్ బిహారీ వాజపేయి శతజయంతి నీ పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ల్లో ఆయన విగ్రహ ప్రతిష్ఠ నంద్యాలలో ఏర్పాటు చేస్తున్న సందర్భంగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి. ఎన్ మాధవ్ నేతృత్వంలో చేపట్టిన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు బిసి జనార్ధన్ రెడ్డి, ఎన్.ఎం.డి.ఫరూక్,సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం బహిరంగ సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి చరిత్రలో మరచిపోలేని నాయకులన్నారు.సిద్ధాంతాలు,విలువలతో రాజకీయం చేసిన మహనీయుడన్నారు.ప్రపంచదేశాలకు దీటుగా భారత దేశం అభివృద్ధి చెందాలని ఆ దిశగా కృషిచేశారన్నారు.సంక్షేమం,అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు .రహదారులు, ఐటి,పారిశ్రామిక, విద్యా, వైద్యం,ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించి మార్గదర్శకు డయ్యారన్నారు. వాజపేయి పాలనలో ప్రతిపాదించిన సుపరిపాలన,జాతీయ ఐక్యత,సమగ్ర అభివృద్ధి విధానాలు దేశానికి కొత్త దిశ..

• వివరాలు 2లో

## కూటమి ప్రభుత్వంతోనే.. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యం

- వాణిజ్య, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్





**కర్నూలు విద్య, డిసెంబరు 13, ప్రభాతవార్తః**
కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్నిరంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఈదేవాదాయశాఖ పరిపాలన భవన సముదాయ నిరా ్మణానికి సుమారు రూ.5 కోట్ల నిధులు కేటాయించి పనులు పూర్తిచేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ కాలంలో కేవలం పునాది వేసి ఫిల్లరుస్థాయిలోనే నిలిచిపోయిన నిర్మానాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు కేటాయించి ప్రత్యేక శ్రద్ధతీసుకొని పనులు పూర్తిచేసి ప్రారంభోత ్సవాలు చేస్తున్నామన్నారు. దేవాదాయశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న అనం నారాయణరెడ్డి పరిపాలనలో సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడని అన్నిశాఖలపై అవగాహనతో వ్యవహారించే వ్యక్తి దేవాదాయశాఖ మంత్రిగా ఉండడం రాష్ట్రానికి ఎంతో మేలని టీజీ భరత్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల నాయకత్వంలోనే సాధ్యమవుతున్నాయన్నారు. రాష్ట్రంలో అన్నిప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనే లక్ష ్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనంతపురం నుంచి కర్నూలు వరకు ఇండస్ట్రీయల్ కారిడార్ అభివృద్ధి లేపాక్షి ప్రాంతంలో డిఫెన్స్ స్పేస్, స్టిల్ రంగాలకు రంగాలకు సంబంధించి ప్రత్యేక కారిడార్‌ల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే దేవాదాయశాఖకు సంబంధించిన ధార్మిక భవనం పూర్తిస్థాయిలో నిరా ్మణం పూర్తి అయిందన్నారు. రాయలసీమకు తలమానికంగా నిలిచే ఈనూతన కార్యాలయం అత్యంత అహ్లాద కరమైన వాతావరణంలో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. దేవాదాయశాఖకు సంబంధించిన అధికారులు సిబ్బంది సమర ్థవంతంగా ప్రజలకు సేవలు అందించేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులతో పాటు ఈకార్యాలయాన్ని రూపొందించారన్నారు. ఈనూతన ధార్మిక భవనం రాయలసీమ ప్రాంత ప్రజలకు ఆలయాల పరిపాలనకు ఒక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్ లాల్, కమిషనర్ రామచంద్రమోహన్, రీజినల్ జాయింట్ కమిషనర్ ఆజాద్, డిప్యూటి కమిషనర్ గురు ప్రసాద్, సూపరింటెండెంట్ ఇంజనీర్ సతీష్, తదితర అధికారులు పాల్గొన్నారు.



## దమ్ముంటే ఎమ్మెల్యే అసెంబ్లీకి వెళ్ళి అభివృద్ధిపై మాట్లాడాలి

- వైయస్సార్ పాలనలో ఒక్క రోడ్డు వేయలేదు
- టిడిపి వైకుంఠం జ్యోతి



**ఆలూరు,డిసెంబరు 13,ప్రభాతవార్త:**
వైయస్సార్ పాలనలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని మా ప్రభుత్వంలో అభివృద్ధి వెల్లువ జరిగిందని, దమ్ముంటే ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అసెంబ్లీకి వెళ్ళి మాట్లాడాలని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి అన్నారు. శనివారం స్తానిక వసతి గృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతు కూటమి ప్రభుత్వంపై ఎమ్మెలేయ విరుపాక్షి చేస్తున్న అసత్య ప్రచారాలను వెంటనే మానుకోవాలన్నారు. గత వైయస్సార్‌సిపి ప్రభుత్వ పాలనలోనియోజకవర్గంలో ఒక్క సీసీ రోడ్డు గాని తారు రోడ్డు కాని వేయలేదని,అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేక పోయారని విమర్శించారు. పించన్ల విషయంలోను నిర్లక్ష్యం జరిగిందనినిజమైన పించన్ల దారులకు పించన్లు అందక పోవడంతో పాటు వృద్దాప్య పించన్లను కూడా ఆపేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. సర్వశిక్ష అభయాన్ కింద దాదాపు రూ.50 కోట్లు మంజూరు చేయడంలో కీలక పాత్ర పోషించానని, ఆలూరు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై నాపై అనవరసర విమర్శలు చేస్తూ బురదజల్లే మాటలు మానుకోవాలని ఆమె తెలిపారు. ఈ కారయక్రమంలో రామదుర్గం తిమ్మయ్య,నగరడోణ కిష్టప్ప, సహకార బ్యాంక్ చైర్మన్ కురువ ఈరనన, మండల కన్వీనర్ శీనప్ప, ఆస్పరి కృష్ణ, తుమ్మలబీడడు ఎంపిటిసి రమేష్, కమ్మరచేడు దేవేంద్రప్ప, కొండా రామాంజనేయులు, బిల్లేకల్ వెంకటేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# చరిత్రలో మరచిపోలేని నాయకుడు..మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి..

**(మొదటి పేజీ తరువాయి ) :** చూపించాయన్నారు.దేశం ముందుకు ఎలా వెళ్లాలి అని దూరదృష్టిని నిర్దేశించారన్నారు.వాజపేయి ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ కొనసాగిస్తూ పథకాలను మరింత విస్తరింపజేస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం 11 ఏళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం,అభివృద్ధితో 25 మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారన్నారు.వాజపేయి,మోదీ నాయకత్వాలు అందించిన అభివృద్ధితో ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్త లో 10 వ స్థానంలో ఉన్న భారతదేశం 4 వ స్థానంకు చేరే విధంగా చేశారన్నారు.సాధారణ కుటుంబంలో జన్మించి సిద్ధాంతాలు ,విలువలతో కూడిన రాజకీయాలు చేశారన్నారు.10 సార్లు లోక సభ,2 సార్లు రాజ్యసభకు ఎన్నికై హుందాగా రాజకీయాలు చేశారన్నారు.విద్యార్థి దశ నుంచే రాజకీయాలు చేసి 70 ఏళ్ల వరకు రాజకీయాల్లో ప్రజాసేవ చేశారన్నారు.దేశంలోని రైతులకు, వ్యవసాయం, శాంతి భద్రతలు,అక్కా చెల్లెళ్ల బాగోగులు,నిరుద్యోగ సమస్య పై నిరంతర శ్రామికుడిగా పనిచేశారన్నారు.దేశంలో 12 సార్లు లోక సభ,రాజ్య సభ తో పాటు మూడు సార్లు ప్రధానిగా చేసి మచ్చలేని నాయకుడుగా రాజకీయాల్లో పేరు తెచ్చుకున్నారన్నారు. నమ్ముకున్న సిద్ధాంతాలకు రాజి పడకుండా,ప్రతి పక్షాలను మాటల అంకుశంతో పొడుస్తూ అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్న నాయకుడు అన్నారు. ప్రపంచదేశాల అజమాయిషీ తల వంచక వారి తోక కత్తెరించడంలో ఆయనకు ఆయనే సాటి అని నిరూపించుకున్నారన్నారు. దేశ ప్రయోజనాలకోసం నేను కూలిపోతాను కానీ తల వాంఛను అని అమెరికాకు హెచ్చరికలు చేశారన్నారు. కళాత్మక భావాలు ఉన్నవారు కావడంతో అపజయాన్ని ఒప్పుకోను, కాలం గేసిన గీతను చెరిపేసే విధంగా ప్రణాళికలు రూపొందించారు. రైతులు పండించిన పంటలు తీసుకొని పోవడానికి దారిన రోడ్డు మార్గాలు లేకపోవడంతో దేశ వ్యాప్తంగా గ్రామీణ రోడ్ల ను 60 వేల కోట్లతో అభివృద్ధి చేశారన్నారు.పనికి ఆహార పథకం కింద వ్యవసాయ కూలీలకు కనీస వేతనం కింద అప్పట్లోనే 70 నుంచి 80 వేలకోట్లు విడుదలచేశారని గుర్తుచేశారు.వాజపేయి అనుసరించిన విధానాలను మోదీ హయంలో 86 వేల కోట్లు విడుదల చేశారన్నారు.రైతులకు పంట భీమా పథకాన్ని ఏర్పాటు చేసి లక్షా,75 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారన్నారు.దేశంలో ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించేవిడంగా కళాశాలలు, యూనివర్సిటీ లు, ఐ ఐ టి నూతన విద్యా విధానాన్ని అమలులోకి తీసుకొని రావడంతో ఎందరో విద్యావంతులు అయ్యారన్నారు.సంపద సృష్టించడం డబ్బు ప్రామాణికం కాదని అభివృద్ధితోవాంపడ సృష్టించవచ్చని నిరూపించారన్నారు.దేశ వ్యాప్తంగా 58 వేల కోట్లతో హైవే లు 111 లక్షల కోట్లతో మోలిక సదుపాయాలు కల్పించారన్నారు.మోదీ ఆశయాలకు అనుగుణంగా కూటమి పాలనలో ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు,ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 65 వేల కోట్లతో అభివృద్ధి శ్రీకారం చుట్టారన్నారు.అమరావతి,బెంగళూరు హైవే నిర్మాణం సాగుతుందన్నారు.ల్యాండ్ లైన్ సేవల నుంచి సెల్ ఫోన్ సేవలకు అంకురార్పణ చేశారన్నారు. అయిదు ఏళ్లలో 27 దేశాలు లుకలుకలు లేకుండా చేశారన్నారు.పాకిస్తాన్ తో స్నేహహస్తం కోసం లాహోర్ బస్సు ను ఏర్పాటు చేసి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు బస్సు యాత్ర చేశారన్నారు.పాకిస్తాన్ బుద్ధి మారకపోవడంతో కార్గిల్ యుద్ధంలో భారత దేశం సత్తా చాటుకునేలా చేశారన్నారు.పాకిస్తాన్ భారత దేశం తో మిత్రత్వం కంటే మీ దేశంలో మీ ప్రభుత్వాన్ని ప్రజలు చి కొడుతున్నారని హిత బోధ చేసినా బర్ఫీ మారలేదన్నారు.పాకిస్తాన్ ఎన్నో ఉగ్రదాడి లు చేసినా భారత్ సర్జికల్ స్ట్రైయిట్, ఆపరేషన్ సిందూర్ తో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉగ్రవాదుల స్థావరాలు, ఎయిర్ బేస్ లు నాశనం చేశారన్నారు. వందేమాతరం, బుల్లెట్ ట్రైన్లు బిజెపి ప్రభుత్వ హయంలో రూపుదిద్దుకున్నాయని అన్నారు.అప్పటి ప్రధాని పి వి నరసింహారావు హయంలో నంద్యాల ఎర్రగుంట్ల రైల్వే పనులకు 900 కోట్లతో పూర్తి చేశారన్నారు.రాక్షస పాలన నుంచి బయట పడ్డాం,కూటమి పాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తున్నామని అన్నారు.మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉద్దేశించి సీరియళ్ళ ప్రస్తావన తీసుకొచ్చి అందరిని నవ్వులతో ముంచెత్తారు.మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ సత్త జయంతి సందర్భంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ఠకు రావడం పూర్వ జన్మ సుకృతం అని అన్నారు. ప్రధాని గా మూడు సార్లు పదవులు పొంది భారత దేశం అభివృద్ధికి కృషి చేశారన్నారు.సింగపూరు,దుబాయ్ తరహాలో ఆంధ్ర ప్రదేశ్ లో రహదారుల నిర్మాణాలకు లక్ష కోట్ల పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారు.వైసిపి ప్రభుత్వంలో వెనిక్కి పోయిన పరిశ్రమలు వస్తున్నాయన్నారు.మంత్రి నారా లోకేష్ పరిశ్రమలు వచ్చేందుకు కృషి చేస్తూ లక్షల కోట్లు తో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ నిరుద్యోగ సమస్య కు పరిష్కారం చూపుతున్నారన్నారు.మంత్రి ఎన్.ఏం.డి.ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు మధు అంటే తెలియదు కానీ అభిరుచి మధు అంటే ఒక బ్రాండ్ స్థాయికి ఎదిగారన్నారు. అభిరుచి మధు కు నా పై ప్రత్యేక అభిమానమన్నారు.మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి,ప్రధాని నరేంద్ర మోదీతో ఉన్న సన్నిహితాన్ని వివరిస్తూ గతంలో ప్రధానిగా వాజపేయి పనిచేస్తున్న సమయంలో మైనార్టీలు హజ్ యాత్ర,మక్కా కు వెళ్లేందుకు విమాన ప్రయాణం కష్టంగా మారిందన్నారు.సీఎం నన్ను ప్రధాని వద్దకు వెళ్లి హజ్ యాత్ర కు అనుమతులు తీసుకొని రావాలని చెప్పడంతో అక్కడ ప్రధాని తో కలిసి కేవలం అయిదు నిమిషాల్లో హజ్,మక్కా కు హైదరాబాద్ నుంచి మక్కా కు విమాన యానా సౌకర్యం డైరెక్ట్ గా ఉండే సౌకర్యం కల్పించారని గుర్తుచేశారు. హైదరాబాద్ లో హి టెక్ సిటీ నిర్మాణానికి ప్రధాని అటల్ బిహారీ వాజపేయి సహకరించడంతో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేశారన్నారు.హైదరాబాద్ లో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి 6 వేల ఎకరాలు భూమి కి అనుమతులు ఇచ్చారన్నారు. కార్గిల్ యుద్ధం విజయవంతం కావడానికి సహకరించారన్నారు. కూటమి ప్రభుత్వం, మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వ్యక్తిత్వం అందరిని కలుపుకొని పోయేవారు అన్నారు.పార్లమెంట్ పై దాడి జరిగిన సమయంలో 8 మంది జవాన్లు వీర మరణం పొందారన్నారు. పార్లమెంట్ పై దాడిని వాజపేయి సీరియస్ గా తీసుకుని పాకిస్తాన్ హస్తం ఉండడంతో సైన్యం కు పూర్తి ఆదేశాలు ఇచ్చి దాదాపు 100 మంది ఉగ్రవాదులను జైల్లో పెట్టించారన్నారు.భారతదేశంపై కక్ష కాకుండా ప్రేమ పెంచుకోవాలని ఎన్ని సార్లు ప్రయత్నించినా పాకిస్తాన్ వక్ర బుద్ధి మారకపోవడంతో కార్గిల్ యుద్ధం గట్టి గుణపాఠం ఇచ్చిందన్నారు.ప్రపంచదేశాలు భారత వైపు కన్నెత్తి చూడకుండా మోదీ పాలనలో దీటైన జవాబు ఇస్తున్నారన్నారు.భారత స్వతంత్రం వచ్చిన తర్వాత భారత దేశం మట్టి గడ్డ కాదని పార్లమెంట్ లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి చేసిన ప్రసంగం అందరినీ మంత్రం ముగ్గులు చేసిందన్నారు.భారతదేశ అభివృద్ధి చెందాలని విదేశీ వస్తువులు వద్దు,స్వదేశీ వస్తువులు వదలి అనే నినాదం తీసుకొచ్చారన్నారు. స్వచ్ఛ భారత్ తో దేశం వికసిత్ భారత్ తో పాటు వికసిత్ ఆంధ్రప్రదేశ్ గా మారాలన్నారు.మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ నుంచే ప్రారంభించడం గర్వకారణం అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి దూరదృష్టితో హైవే లు ఏర్పాటుచేయడంతో దేశం రూపురేఖలు మారిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వానికి, బీజేపీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందించడం వల్ల రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. రవాణా వ్యవస్త దారుణంగా ఉండేదని హైవే ల నిర్మాణంతో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.ప్రపంచదేశాలకు బయట పడకుండా ధైర్యంగా నిలబడ్డారని కొనియాడారు. ప్రజలు, ప్రతిపక్షాలు మెచ్చుకునే నాయకుడు అని అన్నారు.నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ బిజెపి పార్టీ నాయకులకు రాయలసీమ అంటే ప్రాణమన్నారు.రాయలసీమ నుంచే అన్ని కార్యక్రమాలు మొదలు కావడం సంతోషం అన్నారు. మహా నాయకులు ప్రపంచంలో వెలుగులోకి తీసుకొని రావాలని ,నేటి యువతకు తెలిసే విధంగా బిజెపి, కూటమి ప్రభుత్వం ఆలోచించి రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాల్లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తున్నారన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ వచ్చిన తర్వాత ప్రతి కార్య కర్తకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు ఆశిస్తున్న విధంగా సముచిత స్థానం అందిస్తున్నారని అన్నారు. కూటమి నాయకులం అందరం కలసి కట్టుగా రాష్ట్ర అభివృద్ధికి పాటు పడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని బిజెపి,జన సేన,తెలుగు దేశం నాయకులు హాజరయ్యారు.

# ఇటుక బట్టీ.. కొల్లగొట్టి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రాయల్టీ చెల్లించడం లేదని తెలుస్తోంది. దాదాపు లక్షలు విలువ చేసే మట్టిని ఇటుకల బట్టీలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పాటు అటవీ ప్రాంతం నుండి కట్టెలను సేకరించి ఇటుకలను కాల్చడానికి వినియోగిస్తున్నట్లు సమాచారం. కొన్ని ఇటుకల బట్టీలు రోడ్డు పక్కనే ఏర్పాటు చేసుకొవడంతో ఇటుకలను కాల్చేటప్పుడు వచ్చే పొగ, దుమ్ము వల్ల వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడ చోటు చేసుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా వెలసిన ఇటుకల బట్టీల నిర్వహకులు అంతా నాఇష్టం ఆడిగేవారెవ్వరూ అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇటుక దందా పై అప్పట్లో కథనాలు రావడంతో కథనానికి స్పందిస్తూ ఎమ్మిగనూరు పట్టణంలోని ఆయా శాఖల నుంచి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలపై తహశీల్దార్ , మునిసిపల్ కమిషనర్ ల ఆధ్వర్యంలో 2023 సంవత్సరం ఏప్రిల్ 6వ తేదిన ఆదోని సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. ఇటుక బట్టీల పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆయా శాఖల నుంచి ఇటుక బట్టీల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, అప్పటి వరకు బట్టీల నిర్వాహకులు ఇటుకలను తయారు చెయ్యకూడదని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఇటుక బట్టీల్లో కార్మికులకు మోలిక వసతులు ఏర్పాటు చేయాలని, కార్మికుల పిల్లలను పనిలో పెట్టకోకుండా బడిలో చేర్చాలని హెచ్చరించారు. అధికారుల ఆదేశాలను భేఖాతర్ చేసి అనుమతులు లేకుండా ఇటుకలను తయారు చేస్తే ఇటుక బట్టీల నిర్వాహకులపై చర్యలు తప్ప వని హెచ్చరించి వెళ్లినట్లు తెలిసింది. అయితే ఇటుకల బట్టీ నిర్వ హకులు అధికారుల మాటలను భేఖాతర్ చేస్తూ నిబంధనలను పక్కన పెట్టి.. ఇటుక బట్టీల దందా మూడు పువ్వులు.. ఆరు కాయలు అన్న చందంగా..విరాజిల్లుతుంది. మరి ఇంత జరుగుతున్నా బదిలీపై వెళ్లిన అధికారులు తనిఖీలు చేసి వదిలేశారు.. మరి నూతనంగా భాధ్యలు స్వీకరించిన ఇంచార్జ్ రెవిన్యూ అధికారులైన స్పందించి చర్యలు తీసుకుంటారా..? లేక ఇటుక బట్టీల నిర్వహకులు ఇచ్చే ముడుపులతో సరిపెట్టుకుంటారో.? వేచి చూడాల్సిందే మరి అంటున్నారు ప్రజలు. **కార్మికులకు దక్కని భరోసా..?** ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులకు ఏలాంటి భరోసా లేకుండా పోయింది. ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ డబ్బులకు తీసుకువచ్చి వారితో వెట్టిచాకీరి చేయించుకుంటున్నారు. ముందుగా కొంత డబ్బు వారికి అడ్వాన్స్ ఎర వేసి తక్కువ వేతనంతో జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా వెలసిన ఇటుకల బట్టీల్లో పని కల్పిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పనిచేసే ప్రతి కార్మికుడికి, కార్మికురాలికి బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీయాలి. కార్మికులు ఎక్కడైతే పనిచేస్తారో అక్కడ రేకులతో షెడ్డు నిర్మాణం, స్నానం చేయడానికి మరుగుదొడ్డు తాత్కలికంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కార్మికుల పిల్లలు చదువుకు దూరంగా కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వారానికి ఒకసారి ఖర్చుల కోసం సామాగ్రికి కొంత డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. నెల తరువాత వారు పనిచేసిన వేతనానికి చెందిన డబ్బులు చేతికి లేదంటే వారు తీసిన బ్యాంకు ఖాతాలోకి తప్పనిసరిగా జమచేయాలి. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇటుకల బట్టీల వ్యాపారంపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. కాని ఇటుకల బట్టీల వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇటుకల బట్టి యాజమాన్యం ఆడిందే ఆట.. పాడిందే పాటగా తయారైయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారుల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇటుకల బట్టీలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **మైనింగ్ అధికారులు ఏక్కడ..?** ఇటుక బట్టీలకు మట్టి తవ్వాలంటే మైనింగ్ శాఖ అధికారుల అనుమతులు పొందాల్సి ఉంటుంది. కానీ వ్యాపారులు సంబంధిత అధికారులకు మామూళ్లతో ఎరవేస్తూ గుట్టు చప్పుడుకాకుండా తమ పని పూర్తి చేసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో ఇటుకబట్టీలు నడుస్తున్నాయి. వీరంతా మైనింగ్ శాఖ అనుమతులు తీసుకుంటే ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం వచ్చే ఆవకాశం ఉంది. ఇదంతా అధికారుల కళ్లముందే కనిపిస్తున్నా చూసి చూడనట్టు వ్యవహారించడం వ్యాపారులకు కలిసి వస్తోంది. ఇకనైనా నిబంధనలను పకడ్బందీగా అమలు చేస్తే ప్రభుత్వానికి లక్షల రూపాయల ఆదాయం సమకూరనుంది.

## చదవాలంటే కిలోమీటరు నడవాల్సిందే..



**కొత్తపల్లె, డిసెంబరు 13, ప్రభాతవార్తః** ఎం లింగాపురం గ్రామానికి చెందిన విద్యార్థులు గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదవాలంటే కిలో మీటరు నడవాల్సిందే అని విద్యార్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎం లింగాపురం గ్రామానికి చెందిన సుమారు 70 మంది విద్యార్థులు గోకవరం జడ్పీ పాఠశాలలో చదువుతున్నారు. సమయానికి బస్సులు లేకపోవడంతో కొంతమంది విద్యార్థులు నడుచుకుంటూ మరికొంత మంది సైకిళ్ళపై వెళ్తున్నారు. బాలికలు నడుచుకుంటూ వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి పాఠశాల సమయానికి బస్సు నడపాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అందరు శాంతిమార్గంలో నడవాలి



**కొత్తపల్లె, డిసెంబరు 13, ప్రభాతవార్తః** ప్రతిఒక్కరు ఏసుక్రీస్తు చూపిన శాంతిమార్గంలో నడవాలని కొత్తపల్లె సిఎస్ఐ సంఘ పాస్టర్ చైర్మన్ భరత్ దివాకర్ బాబు అన్నారు. శనివారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో రాత్రి సెమిక్రిస మ్స్ వేడుకల్లో భాగంగా క్యాండిలైట్ సర్వీసు కార్యక్రమాన్ని కర్నూలు సిఎస్ఐ సంఘం సభ్యులు పద్మమ్మ భారతిల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చిన్న, పెద్దలందరు కొవ్వొత్తులు చేతపట్టి వీధుల వెంట ఏసుక్రీస్తు పుట్టుకను గురించి పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పాస్టేట్ చైర్మన్ భరత్ దివాకర్ బాబు ఏసుక్రీస్తు జనన విధానం, ఆయన భూలోకంలో చేసిన సేవలను ఆయన నడిచిన శాంతి మార్గాలను క్రైస్తవులకు వివరించారు. ప్రతిఒక్కరు ఏసుక్రీస్తు అను సరించి శాంతి సమాధానం ఇతరులను ప్రేమించడం వంటి కార్యక్రమాలు చేయాలన్నారు. అధ్యాత్మిక జీవితంతో ప్రతిఒక్కరు స్వర్గప్రాప్తి పొందుతారన్నారు. అనంతరం కేక్ కట్‌చేసి సెమిక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆర్‌సిఎం చర్చి పాస్టర్ జయన్న, పెద్దలు మార్కు రవికుమార్ దేవదాసు సొలోమెన్, సుబ్బన్న, ఏసుదాసు, వై రవికుమార్ చంద్రబాబు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు..!



**పెద్దకడబూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎంపీపీ శ్రీవిద్య అన్నారు సమావేశానికి దుమ్మా కొట్టిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు మండల కేంద్రమైన పెద్దకడబూ లో మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో ప్రభావతి దేవి ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీవిద్య అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన తహసీల్దార్ గీతా ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారిణి సుచరితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కాకపోతే ఎలా అని మండిపడ్డారు. తమ శాఖలలో ఉన్న సమస్యలను ఎవరిని అడగాలని అధికారుల తరుపున సర్వసభ్య సమావేశానికి వచ్చిన ప్రతినిధులను ప్రశ్నించారు. సర్వసభ్య సమావేశానికి హాజరు కాని అధికారులకు సోకాజ్ నోటీసులను జారీ చేయాలని ఎంపీడీవో ప్రభావతి దేవిని ఆదేశించారు. మండలంలోని ఆయా శాఖల అధికారులు అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేయాలన్నారు అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని కోరారు. హనుమాపురం గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు నరవ శశిరేఖ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మండలం, గ్రామాల అభివృద్ధికి లక్షలాది రూపాయలను విడుదల చేస్తుందని ఆయా శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో సద్వినియోగం చేసుకొని ముందుకెళ్లాలన్నారు మాక్ అసెంబ్లీ ద్వారా విద్యార్థులలోని భాషణ నైపుణ్యాన్ని కూటమి ప్రభుత్వం వెలికి తీసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఆయా వర్గాల ప్రజలకు అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పెద్దకడబూరు ఆదోని ప్రధాన రహదారి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ. 6 కోట్ల నిధులు విడుదల చేసిందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు ఎంపీటీసీలకు వేతనాలు విడుదల చేయాలి ఎంపీటీసీలకు గౌరవ వేతనం విడుదల చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ శ్రీవిద్య, వైస్ ఎంపీపీలు ముత్తమ్మ, ఇర్ఫాన్ దేశాయ్, ఎంపీటీసీలు కుదే లక్ష్మి, సుజాత, కురువ వెంకటేశ్, మల్లేష్, బీటీ ఎంపీడీవో ప్రభావతి దేవికి వినతిపత్రం అందజేశారు. గత 26 నెలల గౌరవ వేతనం అందాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎంపీటీసీలకు ఇవ్వాల్సిన గౌరవ వేతనం విడుదలపై నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ఆదోని ప్రత్యేక జిల్లా కోసం తీర్మాణం చేయాలని వినతి ఆదోని ప్రత్యేక జిల్లా కోసం మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు ఏకగ్రీవ తీర్మాణం చేసి ప్రభుత్వానికి పంపాలని సీపీఐ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ శ్రీవిద్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మన్న, జెడ్పీటీసీ రాజేశ్వరి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు కో ఆప్షన్ సభ్యులు షేర్ ఖాన్ పటేల్, సొసైటీల అధ్యక్షులు కందనాతి నరసప్ప, మీ సేవ ఆంజనేయులు, ఇరిగేషన్ శాఖ జేఈ సంజీవ్ కుమార్ ఏపీఎం శ్రీనివాసులు, ఏపీవో చంద్రశేఖర్, ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ వీర గోవిందమ్మ, పశు వైద్యాధికారి వికాస్ తేజ, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## టవర్లు వేశారు.. నష్టపరిహారం చెల్లించలేదు..!



**బేతంచెర్ల, డిసెంబరు 13, ప్రభాతవార్తః** తమ పొలాల్లో గ్రీన్‌కో ఎనర్జీ ప్రతినిధులు 2023లో టవర్లు వేశారు. నష్టపరిహారం చెల్లించలేదు. టవర్ల కోసం తీసిన మట్టిని తొలగించలేదని బుగ్గానిపల్లె రైతులు అవేదన వ్యక్తం చేశారు. పాణ్యం మండలం కందికాయపల్లె వద్ద ఏర్పాటుచేసిన సోలార్ ప్లాంట్ నుండి విద్యుత్‌ను మెయిన్ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు చేరవేసేందుకు 400 కెవి టవర్లను 2023లో గ్రీన్ కో ఎనర్జీ వారు బుగ్గానిపల్లెకు చెందిన రైతుల పొలాల్లో టవర్లును నిర్మించారు. ఇందులో భాగంగా బుగ్గానిపల్లెకు చెందిన వల్లంపాటు జయమ్మ, హరిష్ నాయుడు, బాలుతో పాటు కేశాలు నాయుడు, సయ్యద్‌ల పొలాల్లో టవర్లను వేసేందుకు లోతైన గుంతలను తీయడం జరిగింది. అందులో వచ్చిన మట్టిని గుట్టలు గుట్టలుగా పొలంలోనే వదలివెళ్లారు. అలాగే టవర్లు ఏర్పాటు చేయడం వల్ల రైతులు నష్టపోయే పంట దిగుబడిని గుత్తేదారులు మూడింతలుగా చెల్లించాల్సి ఉంటుంది. ఇవి ఏమి తమకు చెల్లించకుండా టవర్లను ఏర్పాటు చేశారని ఎన్నిమార్లు అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేదని రైతులు అవేదన వ్యక్తం చేశారు. శనివారం టవర్ల నిర్వాహణ నిమిత్తం సిబ్బంది రాగ బాధిత రైతులు వారిని అడ్డుకొని తమ పరిహారం చెల్లించడంతో పాటు గుట్టలు గుట్టలుగా ఉన్న పొలాల్లో ఉన్న మట్టిని బయటకు తరలిస్తేనే పనులు చేసుకునేలా సహకరిస్తామని లేదంటే సోమవారం మరోమారు కలెక్టర్‌కు పిజిఆర్ఎస్‌లో మొరపెట్టుకుంటామని తెలిపారు.

## జనవరి 16 నుండి అహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాలు


**ఆళ్లగడ్డ, డిసెంబరు 13, ప్రభాతవార్తః** దేశంలో ప్రసిద్ద వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాలు వచ్చే జనవరిలో సంక్రాంతి పర్వదినం మరసటిరోజు కనుమ పండుగ 16న పార్వేట ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయి. అందుకు కావాల్సిన ఏర్పాట్లు అహోబిలం దేవస్థానం సి ఏ ఓ వి ఎల్ ఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో చురుగ్గా సాగుతున్నాయి. కనుమ పండుగ రోజు సాయంకాలం ప్రత్యేక పల్లకీలో శ్రీజ్వాలా నరసింహస్వామి, శ్రీప్రహ్లాదవరదస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకీలో కొలువుచేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం స్వామివార్ల పార్వేట ఉత్సవ పల్లకీ గ్రామాలకు బయలుదేరి పోతుంది, స్వామివారు పల్లకీలో 35 రోజులు జనవరి 16 నుండి ఫిబ్రవరి 19 వరకు ఉదయానికి స్వామివారి పార్వేట ముగించుకొని తిరిగి అహోబిలం చేరుకుంటారు. ఫిబ్రవరి 21 నుంచి ఎగువ, దిగువ అహోబిలం ఆలయాల్లో శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి, స్వామివారి తమ కళ్యాణానికి స్వయంగా ఆహ్వానించడానికి పార్వేట పేరిట ప్రత్యేక పల్లకీలో భగవంతుడు భక్తుల చెంత గ్రామాలకు బయలుదేరి వెళ్తారు. దేశంలో ఎక్కడ కూడ స్వామివారు తమ భక్తుల చెంతకు వెళ్లేది అది ఒక లక్ష్మీనరసింహస్వామి వారు మాత్రమే వెళ్తారు. దాదాపు 300 సంవత్సరాల క్రిందట అహోబిలం మఠం మొదటి పీటాధిపతి శ్రీశ్రీశ్రీ అధివన్ శఠగోపస్వాముల వారు ఈస్వామివారి పార్వేట ఉత్సవాన్ని ఏర్పాటు చేశారని ఆనాటి నుండి ఈనాటి వరకు కూడ అదే సాంప్రదాయం కొనగసాగుతుంది. ఈసంవత్సరం గడువు తక్కువ ఉన్నందున అయా గ్రామాలకు స్వామివారి పార్వేట ఉత్సవ పల్లకీ రాగానే స్వామివారికి స్వాగతం పలికి గ్రామస్థులు, భక్తులు, గ్రామ విఆర్వోలు, పోలీస్ అధికారులు త్వరగా పూర్తిచేసి పక్క గ్రామానికి పంపి అహోబిలం దేవస్థానం అధికారులకు పల్లకీలోని అర్చక స్వాములకు బోయిలకు సహకరిస్తారు.

## చదువుతోపాటు క్రీడల్లోను విజయాలు సాధించాలి



**కర్నూల్ హాస్పిటల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ఈ ఉదయం 8 గంటలకు స్థానిక బి క్యాంపు గ్రౌండ్ నందు ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ నిర్వహించడం జరిగినది. అధ్యక్షత వహించిన విక్టర్ మరియు ముఖ్య అతిథులుగా మాజీ కార్యదర్శి డాక్టర్ హర్షవర్ధన్ మరియు ఒలంపిక్ సంఘం కార్యదర్శి రామాంజనేయులు గారు సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు జాఫర్ మున్న మరియు ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మయ్య కోచ్ కాశీ రావు నసిరుల్లా బేగ్ బిల్లా శీను మల్లేష్ మల్లీ లతో కలిసి నాలుగు కిలోమీటర్లు 8 కిలోమీటర్లు 12 కిలోమీటర్ల పరుగును నిర్వహించారు. రామాంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ప ఎక్కువగా జరగాలని పేర్కొన్నారు అదేవిధంగా మాజీ కార్యదర్శి డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో నువ్వు ఉంటే రాష్ట్రస్థాయిలోనూ దేశస్థాయిలోనూ వెంకటరామిరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని అథ్లెటిక్ సంఘం సభ్యులు అందరూ కలిసి వెంకట్రామరెడ్డిని ఘనంగా సన్మానించారు అదేవిధంగా సన్మాన గ్రహీత వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ గురువులు నేర్పిన మెలకువలతో ఈరోజు నేను దక్షిణ ఆసియా దేశాలలో 800 మీటర్ల పరుగు పందెంలో మూడవ స్థానం సాధించానని పేర్కొన్నాడు.విజేతలైన క్రీడలకు సర్టిఫికెట్స్ వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగిందిఅని శ్రీనివాసులు పేర్కొన్నాడు కాకినాడ జిల్లాలోని పెద్దాపురం పట్టణం లో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోట్లీలకు మన కర్నూలు జిల్లా క్రీడాకారులను పాల్గొంటారని ఇన్చార్జి కార్యదర్శి లక్ష్మయ్య మరియు సహాయ కార్యదర్శి బిల్లా శీను అథెరటిక్ కోచ్ కాశీ రావు పేర్కొన్నారు.

## ఘనంగా జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు



**నంద్యాల, డిసెంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల జిల్లా క్రీడాభారతి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు క్రాంతినగర్ శ్రీశాంతినికేతన్ సీబీఎస్ఈ విద్యాసంస్థల క్రీడామైదానం నందు డిసెంబరు 13 నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్రీడా భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జి రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా క్రీడాభారతి అధ్యక్షులు శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్‌లు పాల్గొని క్రీడాభారతి జాయింట్ సెక్రెటరీలు జి రామసుబ్బారెడ్డి, రాజా రమేష్ చక్రవర్తి తదితరుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. అండర్-13, అండర్-16 విభాగాల యందు పాఠశాలల బాలురకు మాత్రమే క్రీడాభారతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈపోటీల యందు జూనియర్స్ విభాగం నందు 12 టీమ్‌లు, సీనియర్ విభాగం నందు 12 టీమ్‌లు పాల్గొన్నాయి. ముఖ్య అతిథులు క్రీడాకారులతో క్రీడాస్ఫూర్తితో ఆడాలని ప్రతిజ్ఞ చేయించారు.

## మెడికవర్ హాస్పిటల్స్, కర్నూలులో కార్డియాక్ వింటర్ ప్యాకేజ్

కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :



చలి కాలంలో గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలకు తక్కువ ధరల్లో హార్ట్ చెకప్ సేవలు అందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్ కర్నూలు కార్డియాక్ వింటర్ ప్యాకేజ్‌ను ప్రారంభించింది. ఈ ప్యాకేజ్‌ను జిల్లా ఎస్పీ విక్రంత్ పటేల్ ( ఐపీఎస్) ఆవిష్కరించారు. అదే రోజు ఆయన పుట్టిన రోజు కావడంతో ఆసుపత్రి ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రంత్ పటేల్ మాట్లాడుతూ, మెడికవర్ హాస్పిటల్స్ ఆరోగ్య భద్రత కార్యక్రమం ద్వారా పోలీసు శాఖకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. చలికాలంలో హార్ట్ ఎటాక్ ప్రమాదం ఎక్కువగా ఉండటంతో నియమిత హార్ట్ చెకప్‌లు అవసరమని సూచించారు. మెడికవర్ హాస్పిటల్స్ క్లస్టర్ హెడ్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు సాధారణంగా రూ.2800 విలువ చేసే ఈ ప్యాకేజ్‌ను చలి కాల ప్రత్యేక ఆఫర్‌గా కేవలం ..499 కు అందిస్తున్నామని చెప్పారు. ఈ సి జి, 2 డి ఎకో, కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్ వంటి సేవలు ఇందులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ ఖాదర్ బాషా పాల్గొన్నారు. చలి కాలంలో గుండె సమస్యలు పెరుగుతాయని వైద్యులు ప్రజలకు సూచించారు. ఈ ప్యాకేజ్ 2026 జనవరి 31 వరకు అందుబాటులో ఉంటుంది.


## క్రిస్మస్ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి..

: రాష్ట్ర మంత్రి టీజీ భరత్..



**కర్నూల్ హాస్పిటల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని మౌర్య ఇన్‌లో కర్నూలు నగరంలోని పాస్టర్లతో మంత్రి టీజీ భరత్ క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్ సర్వీస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించి పాస్టర్ల దీవెనలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పాస్టర్లకు ఎలాంటి అవసరమైనా తాను అండగా ఉంటానన్నారు. ఇతరులకు సేవ చేస్తే మనకెంతో మంచి జరుగుతుందని అందరూ గ్రహించాలన్నారు. తన తండ్రి టీజీ వెంకటేష్ నుండి తనకు సేవా గుణం వచ్చిందన్నారు. తాము ఏనాడు మాటిచ్చి తప్పలేదని మంత్రి తెలిపారు. ఇక తమ కూటమి ప్రభుత్వం అన్ని కులాలు, మతాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో విధులు బహిష్కరించిన పంచాయతీ కాంట్రాక్ట్ కార్మికులు




**వెల్దుర్తి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** వెల్దుర్తి మేజర్‌గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శనివారం తమ విధులు బహిష్కరించి కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు చిన్నపాటి వేతనాలు వస్తాయని క్రిస్‌మస్ పండుగ రానున్న సందర్భంగా తాము విన్నవించుకున్న పాలకులు,అధికారులు తమకు గత 7 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని దీంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.నిన్నటిరోజు శుక్రవారం పట్టణంలో వీధిదీపాలను తాము వేయలేదన్నారు.తమకు వేతనాలు ఇవ్వకపోతే పారిశుద్ధ్యపనులు,తాగునీటి సరఫరా చేయమని పంచాయతీ కార్మికులు అన్నారు.ఈ విషయంపై పంచాయతీ కార్మికులు వెల్దుర్తి సర్కిల్ కార్యాలయానికి వెళ్లి వెల్దుర్తి సర్కిల్ సిఐ యుగంధర్‌కు విన్నవించారు.వెల్దుర్తి సిఐ స్పందించి వెల్దుర్తి మేజర్‌గ్రామపంచాయతీ సర్పంచ్ ముత్యాల శైలజ,ఇఓ లక్ష్మీనాథ్,గ్రామపంచాయతీ కాంట్రాక్ట్ కార్మికులతో సమావేశమయ్యారు.ఈనెల15న గ్రామపంచాయతీ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించి టెండర్ విధానంలో అందరికి అందుబాటులో ఉండే వ్యక్తికి కాంట్రాక్టర్‌గా నియమించుకొని తీర్మానం చేసి సిబ్బందికి వేతనాలు అందించాలని సిఐ సూచించారు.

## వైసిపి పార్టీ గెలుపుకు.. యువనాయకత్వం ఉరకలు



**ఆత్మకూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** రాష్ట్ర వైసిపి రాజకీయాలలో యువతకు ఉత్సాహం అందిస్తూ వైసిపి పార్టీ అధిష్టానం ఇచ్చిన నామినేటెడ్ పార్టీ పదవుల్లో కీలక రాజకీయాలు కొనసాగిస్తూ యువతకు అండగా ఉంటూ వైసిపి పార్టీ గెలుపుకు అన్ని విధాలుగా పాటుపడుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ వర్కింగ్ అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని శనివారం శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘంలో వైసిపి రాష్ట్ర యూత్ సెక్రెటరీ 16వ వార్డు కౌన్సిలర్ కురుపాటి విజయ్ చౌదరి మొదటిసారిగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆత్మకూరు కి రావడంతో పూల పుష్పంతో మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు ఈ సందర్భంగా కురుపాటి విజయ్ చౌదరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో కష్టపడి నాయకులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలియజేశారు వైసిపి రాజకీయాలలో యువత ఎంతో ఉత్సాహంగా ఉరకలు వేస్తున్నారని కొనియాడారు రాష్ట్రవ్యాప్తంగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వైసీపీ పార్టీలో కొనసాగిస్తున్న రాజకీయాలు ఎంతో ఉత్సాహంగా ఉన్నాయని తెలియజేశారు.

## జాతీయ లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కారం



**ఆదోనిలీగల్, డిసెంబరు 13, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ, సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఇందులో వివిధ కేసులు పరిష్కారమయ్యాయి. రూ.1.35 కోట్ల వరకు సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా న్యాయం చేయడం జరిగిందని జడ్జి పి.జె.సుధ తెలిపారు. ఇందులో రూ.50 లక్షలు డీడీ బాధితా కుటుంబాలకు మరొకరికి రూ.31 లక్షల పరిహారం ఇవ్వడం జరిగిందన్నారు. రూ.3 కోట్లకు సంబంధించిన కేసులు పరిష్కారమయ్యాయన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలు తమ కేసుల విషయంలో ఇంటి పెద్దను కోల్పోయిన బాధితా కుటుంబాలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని జడ్జి ఆదేశించారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు కేసులను పరిష్కరించుకోవచ్చున్నారు. జడ్జిలు సుభాష , శ్రీవల్లి, అర్చన పాల్గొన్నారు.

## కూటమీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**గోనెగండ్ల, డిసెంబరు 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వంలోనే గ్రామీణా ప్రాంతాలు అభివృద్ధి చేందుతున్నాయని రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ అన్నారు.శనివారం గోనెగండ్ల మండల గాజులదిన్నె గ్రామంలో రూ.95లక్షలతో చేస్తున్న పనులను మాజీ ఎంపీపీ హను ఒమతు, లక్ష్మీదేవమ్మ కలసి పనులకు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు,ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి సహకారంతో గాజులదిన్నె గ్రామంలో సీసీరోడ్డు,డ్రైనేజి పనులు చేపడుతున్నామని తెలిపారు.ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమలతో ముందుకు వెలుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉపసర్పంచ్ రాజు,మాజీ సర్పంచ్ యాకోబు,గాజులదిన్నె మత్స్య సంఘం అధ్యక్షుడు రంగస్వామి,హరికృష్ణ, కాంట్రాక్టర్ చిన్ననేలటూరు నాగన్న,టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డివిజన్‌స్థాయిలో నిర్వహించే క్రికెట్ పోటీలలో పాల్గొనేందుకు టీచర్లకు శిక్షణ



**పగిడ్యాల, డిసెంబరు 13, ప్రభాతవార్త :** ఆత్మకూరు డివిజన్ స్థాయిలో నిర్వహించే ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలలో పాల్గొనేందుకు స్థానిక జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో ప్రత్యేక క్రికెట్ జట్టు శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని శనివారం మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు ప్రారంభించడంతో పాటు పాల్గొని వారిలో మెలుకువలు నేర్పింస్తూ తగిన సూచనలు ఇచ్చారు. అదేవిధంగా మహిళా టీచర్ల మండల స్థాయిలో ఎంపికైన త్రోబాల్ జట్టుకు ఆత్మకూరు డివిజన్‌లో నిర్వహించే త్రోబాల్ పోటీలకు వెళ్తున్న త్రోబాల్ జట్టుకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమం మూడు రోజుల నుండి కొనసాగుతుంది. మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ మాట్లాడుతూ మండలంలోని ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు మండల స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించి ప్రతిభకనబరిచిన టీచర్లను క్రికెట్ జట్టును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈజట్టు ఆత్మకూరులో సోమవారం డివిజన్‌స్థాయిలో నిర్వహించే క్రికెట్ పోటీలలో పాల్గొనడం జరుగుతుందనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ తెలిపారు. డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని జిల్లా స్థాయిలో నిర్వహించే క్రికెట్ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలనీ టీచర్ల జట్టుకు మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ సూచించారు.



## కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

**దేవనకొండ, డిసెంబరు 13, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన దేవనకొండలోని ఎస్సీ కాలనీలో నివాసముంటున్న పారివుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న రామాంజనేయులు కిడ్నీలు పాడై అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యులు నారాయణరెడ్డి శనివారం దేవనకొండకు చేరుకున్నారు. బాధితుడు రామాంజనేయులను పరామర్శించి, రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.



## ఇంచార్జీ ఎక్సైజ్ సిఐ గా మోద్దీన్ బాషా..!

**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు ఇంచార్జీ ఎక్సైజ్ సిఐ గా మోద్దీన్ బాషా శనివారం బాధ్యతలు స్వీకరించారు. గత ఎక్సైజ్ సిఐ రమేష్ రెడ్డి సెలవులపై వెళ్లడంతో జిల్లా ఎక్సైజ్ శాఖ మొబైల్ పార్టీ సిఐ గా విధులు నిర్వహిస్తున్న మోద్దీన్ బాషా ను గత కొద్దిరోజులుగా ఇంచార్జీ గా ఎమ్మిగనూరు ఎక్సైజ్ శాఖ కు బదిలీ చేసినట్లు తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బెల్టు షాపులు, డాబాల్లో మద్యం సేవించేందుకు అనుమతి ఇచ్చే డాబా యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం దుకాణాల పక్కనే బెల్టు షాపులు నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, మద్యం దుకాణం సీజ్ చేయడం జరుగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు నిర్వహించినా, డాబాల్లో మద్యం సిట్టింగులు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ ఇస్మాయిల్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా భావించాలి

**– పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య**

**దేవనకొండ, డిసెంబరు 13, ప్రభాతవార్త ;** క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా భావించాలని పత్తికొండ డీఎస్పీ వెంకట రామయ్య, జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్ సభ్యులు నారాయణరెడ్డిలు పేర్కొ న్నారు. క్రిస్మస్ పండగను పురస్కరించుకుని మండలంలోని తెర్నెకల్ గ్రామంలో ఏబీఎం చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి శనివారం వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక వికాసానికి దోహదపడతాయని, క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వంశీనాథ్, బహుమతి దాతలు మాజీ సర్పంచ్ బాట మీద రాజన్న, మాజీ ఉప సర్పంచ్ సత్యరాజు, టోర్నమెంట్ ఆర్గనైజర్లు వెంకప్ప, శ్రీనాథ్, రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## యాగంటి దేవస్థానానికి రూ.10 వేలు విరాళం

**బనగానపల్లె, డిసెంబరు 13, ప్రభాతవార్తః** మండలంలోని యాగంటి ఉమామహేశ్వర దేవస్థానికి మైసూర్ వాస్తవ్యులు శ్రీశరత్ దంపతులు రూ.10,116లు ఆలయ అధికారులకు విరాళం శనివారం అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, సత్యనారాయణశర్మ, దేవేంద్రశర్మ, లోకనాథ్ శర్మ, ప్రవీణ్‌శర్మ, ఆలయ అధికారులు రమేష్‌బాబు, ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.



## హిందూ సమ్మేళనానికి తరలిరండి

**బేతంచెర్ల, డిసెంబరు 13, ప్రభాతవార్త ః**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 14న శేషారెడ్డి హైస్కూల్ నందు నిర్వహిస్తున్న హిందూ సమే మ్మళనం కార్యక్రమానికి హిందూ బంధువులందరు తరలిరావాలని నిర్వహణ సమితి అధ్యక్షులు గౌరి వుశేన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ భారతదేశ ఆత్మ అయిన హిందూవులం సంఘటితంగా సమకూరి సత్తాచాటలన్నదే ఈ సమ్మేళన ఉద్దేశమన్నారు. ప్రతి ఒక్క హిందూ బంధువు వ్యాపారాలు, ఇతర వ్యాపాకాలను పక్కనపెట్టి కుటుంబ సమేతంగా ఈకార్యక్రమానికి తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. సాయంకాలం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈసమ్మేళన కార్యక్రమంలో పూజ్యశ్రీశ్రీ ఆచార్య అభినవ శంకారనందు స్వామిజీ దక్షిణమధ్య ఆర్ఎస్ఎస్ క్షేత్ర ప్రచారక్ భరత్‌కుమార్ హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఆయనతో పాటు కార్యనిర్వాహణ సమితి ప్రతినిధులు ఉన్నారు.

## యువ స్పందన ఆధ్వర్యంలో జాతీయ క్రీడాకారునికి సహాయం

**పత్తికొండ, డిసెంబరు 13, ప్రభాతవార్త :** జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు బైరిగడ్డ వీరేష్ అనే యువకునికి పత్తికొండ యువ స్పందన సొసైటి ఆర్థిక సాయం చేశారు. శనివారం పత్తికొండ పట్టణంలోని యువ సపందన సర్కిల్ నందు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు వీరేశప్ప, సొసైటి అధ్యక్షులు సురేంద్ర, సభ్యులు క్రీడాకారుడు వీరేష కు రూ.15 వేలు ఆర్థిక సహాయాన్ని అంధించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు వెనుకబడిన ప్రాంతం వచ్చిన వీరేష్ జాతీయ స్థాయిలో రాణించడం హార్షణీయమన్నారు. క్రీడాకారుడుకి ఏ సహాయం కావాలన్న యువ స్పందన సొషైటిని సం ప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలలో సొషైటి ఉపాధ్యాక్షుడు లక్ష్మన్న, సెక్రటరీ నాగరాజు, సభ్యులు గిరీష్, రాజేశవ్వరి పాల్గొన్నారు.



## శ్రీరాముడి జీవనమే మానవాళికి ఆదర్శం

**– డాక్టర్ మల్లు వెంకటరెడ్డి**

**కొలిమిగుండ్ల, డిసెంబరు 13, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని యర్రగుడి గ్రామంలో వెలసిన శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక అధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలో భాగంగా మూడు రోజుల పాటు చేసిన భజనలు ధర్మప్రచారకులు నిత్యతృప్తాదాస్ చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. శనివారం ముగింపు సందర్భంగా వేదపండితులు నంద్యాల నాగసాయి, వరకుమార్ శర్మ ఆధ్వర్యంలో ఋష్వేద పండితులు నాగసాయి, శ్రావణ్‌కుమార్, నాగసాయి మణికంఠేశ్వరశర్మ మహిళలందరితో గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండం బాలసుబ్బారెడ్డి, ఎగ్గొని రామసుబ్బారెడ్డి, ఆర్మోనిస్టు కాతా గోపాల్‌రెడ్డి, మోటాడి సుంకిరెడ్డి, లలితమ్మ, కాతా విజయలక్ష్మి, దాసరి ఉమ, మద్దిలేటి, రమణారెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## మండల కేంద్రాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**బనగానపల్లె, డిసెంబరు 13, ప్రభాతవార్తః** ప్రతిసోమవారం అయా మండల్లాలోని తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 10 నుండి 2 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉంటుందని తహశీల్దార్ బత్తుల నారాయణరెడ్డి తెలిపారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండలంలోని అయాగ్రామాల ప్రజలు వారి సమస్యలపై ఆర్జీలు ఇచ్చేందుకు జిల్లా కేంద్రానికి వెళ్లనవసం లేకుండా ఇక వారి ఆర్జీలను మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాల్లో ఇవ్వాలని తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమానికి మండలస్థాయిలోని అధికారులు హాజరవ్వాలని అదేశాలున్నట్లు తెలిపారు.



## రెండవ రోజు కొనసాగిన ఏజేసీ నిరాహార దీక్షలు

**ఆలూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త:**



నియోజకవర్గం కేంద్రమైన ఆలూరులో ని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆదోని జిల్లాగా ప్రకటించాలని కోరుతు రెండవ రోజు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు కనక శ్రీ యూత్ మద్దతు తెలిపారు. ఈ సంధర్భంగా కనకశ్రీ యూత్ నాయకుడు యస్.కె.గిరి మాట్లాడుతు ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం , పత్తికొండ, ఐదు నియోజకవర్గాలను కలిపి ఆదోని జిల్లా చేయాలన్నారు. కర్నూలుకు పోవాలంటే ప్రజలకు చాల ఇబ్బంది కరంగా ఉందని వ్యవయప్రయాసాలతో పాటు సమయం అంతా వృదా అవుతున్నదని, కావున ఆదోని జిల్లా అయితే ఈ ప్రాంత ప్రజలకు అన్ని అందుబాటులో ఉంటాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల కోరిక మేరకు ఆదోనిఇ జిల్లా ప్రకటన చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు యల్లప్ప, రామాంజి, భూపేష్, మల్లికార్జున, శేషప్ప, సిద్దప్ప, మహేష్, రవి, బజారప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఏ.పి ఎన్‌జిఓస్ కార్యవర్గం ఎన్నిక

**నందికొట్కూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త :**



స్తానిక ఎన్జీఓ భవనం నందు శనివారం జరిగిన ఎన్నికలలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్ని అయినట్లు ఎన్నికల అధికారి సి.మోహన్‌రెడ్డి తెలిపారు. నందికొట్కూరు తాలుకా యూనిట్‌కు 11 పదవులకు నామినేషన్ కార్యక్రమం నిర్వహించగా 11పదులకు ఒక్కోక్క నామినేషన్ మాత్రమే రావడంతో ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. తాలుకా అధ్యక్షులుగా అశ్వాటి రాముడు(మెడికల్ డిపార్ట్‌మెంట్), కార్యదర్శిగా ఎన్.సత్యనారాయణ(మెడికల్ డిపార్ట్‌మెంట్), కోశాధికారిగా బి.శ్రీనువాసులు(పశుసంర్ధనశాఖ), సహ అధ్యక్షులు బి.ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులుగా రవికుమార్, సుభాషిణి, కె.వి.యస్.. రాజశేఖర్, సంయుక్త, కార్యదర్శిలుగా యస్.ప్రత్యూష, జె.యమ్. శివకుమార్, బి.వరలక్ష్మి, మహిళా సంయుక్త కార్యదర్శిగా వెంకటలత తోపాటు మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సమాయ సుబ్బలక్ష్మి, పరిశీలకులుగా రవిప్రకాష్ పాల్గొన్నారు.

## బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**నందికొట్కూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త :** స్తానిక బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి.ఎన్.సత్యానారాయణ, డైరెక్టర్స్ ఎస్.రమేష్‌రెడ్డి, ఎస్.సరళాదేవి, ప్రిన్సిపాల్ జి.ఎం.మన్సూర్ అహ్మద్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో డ్రోన్ కెమరాలతో తనిఖీలు

**మిడుతూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ, రూరల్ సిఐ ఆదేశాల మేరకు మిడుతూరు పోలీసులు శనివారం శివారు ప్రాంతంలో చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలు, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, పేకాట, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వంటి కార్యక్రమాలకు అడ్డుకట్టు వేసేందుకు డ్రోన్ కెమరాలతో ప్రత్యేక నిఘా పెట్టినట్లు పోలీసులు తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 1122 కేసులు పరిష్కారం

**ఆలూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త :**



స్తానిక కోర్టు ఆవరణంలో శనివారం జరిగిన జాతీయ లోక్ ఆదాలత్‌లో 1122 కేసులు రాజీతో పరిష్కారం అయినట్లు సివిల్ జడ్జి హేమ తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో ఇరుపక్షాలు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి కేసులను పరిష్కారించుకోవడం హార్షణీయమన్నారు. ఇది న్యాయ వ్యవస్థలపై ప్రజల నమ్మకానికి నిదర్శనం అన్నారు. దీర్ఘ కాలికంగా న్యాయ స్థానాలల్లో పెండింగ్లట ఉన్న కేసులు తక్కువ సమయంలోనే పరిష్కారం అయ్యాయని ప్రజలు తెలిపారు. 135 ఎస్టీ, 807, ఐపిసి, 35 ఎన్ఐ యాక్ట్, 1 డివిసి, ఎంసీ,1, ఎక్సైజ్‌శాఖ 60, సిఎఫ్ఆర్ 1, ఈపి 13, ఓఎస్ టైటిల్ 9, ఓఎస్ డబ్బు 14 మొత్తం 1122 కేసులు పరిష్కారం అయ్యాయని వారు తెలిపారు.

## జాతీయ లోక్ అధాలత్‌లో 583 కేసులు పరిష్కారం

**నందికొట్కూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త :**



స్తానిక కోర్టు ఆవరణంలో శనివారం జరిగిన జాతీయ లోక్ ఆధాలత్ లో 583 కేసులు పరిష్కారం అయినట్లు సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఏ.శోభారాణి, జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య తెలిపారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ శరభయ్య, ఏపిపి సుష్మిత, సీనియర్ మరియు జూనియర న్యాయవాదులు, పోలీసులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించండి

**– తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ**

**వెల్దుర్తి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ విఆర్వో ఉమ్మన్నకు సూచించారు. వెల్దుర్తి పట్టణంలోని ఐజి నగర్‌లో ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్న విషయంపై తహశీల్దార్ శనివారం అక్కడకు వెళ్లి పర్యవేక్షించారు. ఓటర్లు వారి అడ్రస్‌లలో ఉంటున్నారా లేదా అడ్రస్ మారారా తెలుసుకోవాలని సిబ్బందికి సూచించారు. మార్పులు, చేర్పులు ఉంటే ధరఖాస్తు చేసుకోవా లన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## బసలదొడ్డి పైరయ్య స్వామి ముఖద్వారానికి 50 వేలు విరాళం

**: విరాళం అందించిన హైదరాబాద్‌కు చెందిన భక్తుడు**

**పెద్దకడబూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలో బసలదొడ్డి గ్రామంలో వెలసిన వ్యాసరాయ శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి దేవాలయ రాతిశిల ముఖ ద్వారానికి హైదరాబాద్ కు చెందిన భక్తుడు శ్రీ పరమేశ్ తన కూతురు సాయి చైతన్య పేరు మీద 50,000 వేలు విరాళం ఇచ్చినట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ స్వామి శనివారం విలేకరులకు తెలిపారు విరాళం ఇచ్చిన సందర్భంగా భక్తుడు పేరు మీద ప్రత్యేక పూజలు చేయడం జరిగింది స్వామి వారి ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరారు రాతిశిల ముఖద్వారం కొరకు చాలా మంది భక్తులు విరాళాలు ఇవ్వడం అభినందనీయం అన్నారు.



## ఆవును ఢీకొట్టిన లారీ..

**– ప్రమాదంలో ఆవు మృతి**

**మంత్రాలయం, డిసెంబరు 13, ప్రభాతవార్త;** నియోజకవర్గ కేంద్రమైన మంత్రా లయంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఆవు మృతిచెందింది. వివరాల మేరకు... మంత్రాలయంలోని జాతీయ రహదారిపై ఓ గ్యాస్ సిలిండర్‌ల లారీ అతి వేగంగా వెళ్తూ శ్రీ అభయాంజనేయస్వామి దేవా లయం సమీపంలో ఓ ఆవు రోడ్డు దాటుతుండగా లారీ ఆవును బలంగా ఢీకొంది. ఆవుకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు గమనించి ఆవుకు వైద్యం చేశారు. అయినా ఆవుకు తీవ్ర గాయాలు కావడంతో కాసేపటికే మృతిచెందింది. లారీ యజమానిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## స్థానిక సంస్థలు ఎన్నికలను బహిష్కరిస్తాం

**ఆదోని క్రైమ్, డిసెంబరు 13, ప్రభాతవార్తః** ఆదోని పెద్ద హరివాణం మండలంలో తమ గ్రామాలను విలీనం చేసే ప్రక్రియను నిలిపివేయాలని లేనియెడల స్థానిక సంస్థలు స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని సర్పంచ్ ఎంపీటీసీలు ప్రకటించారు శనివారం ఆదోనిలోనే రెడ్డి భవన్ లో 16 గ్రామాల ఎంపిటిసి సర్పంచులు సమావేశం లో తీర్మానించారు. వైస్ ఎంపీపీ నరేంద్ర రెడ్డి, మాదిరే సర్పంచ్ నారాయణ, డానాపురం సర్పంచ్ చంద్రశేఖర్ టిడిపి నాయకుడు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడారు పెద్ద హరివనం మండలంలో మదిర, కడి తోట, జీహోసలి, గనేకల్లు, బసాపురం, నారాయణపురం, చాగి, డానాపురం, సంతే కొల్లూరు, చిన్న హరివనం, నాగనాథన్ హళ్లి, తదితర 16 గ్రామాలు విలీనం జరిగితే రాక పోకలకు ఇబ్బంది పడాల్సి వస్తుంది అన్నారు ముందు నుంచి ఉన్నామన్నారు అధికారులకు వినతి పత్రాలు ఇస్తూనే ఉన్నామన్నారు అయినా తమ విన్నపాన్ని పట్టించుకోని పక్షంలో రాజకీయ పార్టీలు కచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను నిలపడం కానీ జరగనివ్వమని ఎన్నికలను బహిష్కరిస్తామన్నారు త్వరలోనే టిడిపి ఇన్చార్జి మీనాక్షి నాయుడు విన్నవిస్తామన్నారు అంతేకాకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు సీఎం చంద్రబాబు దృష్టికి తమ సమస్యను విన్నవించేందుకు అమరావతికి వెళ్తామన్నారు నాయకులు కారమంచప్ప, రాముడు, షేక్షావలి, మధుర వీరేష్, దానపురం ఈరన్న, రామకృష్ణారెడ్డి, రఘునాథ్ రెడ్డి, గోవిందు, ఉన్నారు.



# ఉచితం మాటున.. ఇసుక దోపిడి..!

- పోలీసులు వచ్చేలోపు పలాయనం
- ఆదోని, ఆరెకల్లు, బిల్లెకల్లు, దేవిబెట్ట, ఎమ్మిగనూరు ప్రాంతాల
- హంద్రీ నదిని తోడుస్తున్న అక్రమార్కులు

**గోనెగండ్ల, డిసెంబరు, 13, ప్రభాతవార్త:** సామాన్యులకు, గృహాలు నిర్మించుకునే పేదలకు ఇసుక అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో కూటమీ ప్రభుత్వం ఉచిత ఇసుక పథకాన్ని ప్రవేశపెట్టింది. దీన్ని ఆసరగా తీసుకొని కొందరు అక్రమార్కులు గంజహళ్లి దగ్గర ఉన్న హంద్రీనదిని తోడుస్తున్నారు. ఒక ట్రిప్పు ఇసుక ట్రాక్టర్ రూ.4000 నుంచి 5000వరకు అమ్మకాలు జరుపుతున్నారు. దూరంను బట్టి మరింత రేటు పెంచుతున్నట్లు తెలుస్తుంది. గంజహళ్లి నుంచి ఆదోని, ఆరెకల్లు, బిల్లెకల్లు, దేవిబెట్ట, ఎమ్మిగనూరు, గోనెగండ్ల ప్రాంతాలకు అక్రమార్కులు యదేచ్ఛగా ఇసుకను తరలిస్తు సోమ్ముచేసుకుంటున్నారు. శనివారం కొందరు ఇసుక అక్రమ వ్యాపారులు ట్రాక్టర్‌లో ఇసుకను తరిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో పోలీసులు గంజహళ్లి య హంద్రీ నదికి వెళ్లేలోపు అక్కడ నుంచి ట్రాక్టర్‌లతో ఇసుకను తరలించుకు పోయారు. అయితే ఎవరు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని పోలీసులు విచారణ చేపట్టారు. ఇసుక వ్యాపారులు రోజుకు 30 నుంచి 40 ట్రాక్టర్ మేర ఇసుక తరలిస్తున్నట్లు తెలుస్తుంది. ఇసుక ట్రాక్టర్‌లు నిరంతరంగా హంద్రీ నదికి వెలుతుండటంతో తమ పొలాలకు వెళ్లే దారి దెబ్బ తింటుందని గంజహళ్లి గ్రామ రైతులు బోరుమంటున్నారు. అలాగే చోటా మోటా నాయకుల చేతివాటానికి అడ్డులేకుండా పోయింది. గంజహళ్లి నుంచి అక్రమంగా ప్రతి రోజు 30 నుంచి ట్రిప్పులకు పైగానే ఇసుకకు తరలిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విధంగా హంద్రీ నదిలోని ఇసుకను తరలిస్తే భూగర్భజలాలు అడుగంటి పోయి వచ్చే వేసవిలో గ్రామంలో తాగునీటి సమస య వస్తుందని గ్రామస్థులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి అక్రమంగా ఇసుకను తరలించే వ్యాపారం చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**- విచారణ చేసి కేసునమోదు చేస్తాంః-చిరంజీవి ఇన్‌చార్జి సీఐ గోనెగండ్ల.**

గంజహళ్లి గ్రామ హంద్రీ నది నుంచి శనివారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే పోలీసులను సంఘటన స్థలంకు పంపాము. అక్కడ నుంచి ఇసుకను అక్రమంగా కొందరు వ్యక్తులు ట్రాక్టర్‌తో తరిలించుకో పోయినట్లు తెలిసింది. ఎవరు తరలించుకోపోయారో విచారణ చేస్తున్నాము. విచారణ చేసి కేసు నమోదు చేస్తాము.



# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం.. : డిఎస్పీ భార్గవి

- పోలీసుల లక్ష్యం జరిమాన కాదు..ప్రమాదాలు నివారించడం..
- చిన్న జాగ్రత్త పెద్ద ప్రమాదాన్ని తప్పిస్తుంది..
- కోసిగి పోలీసు సర్కిల్ కార్యాలయంను తనిఖీ చేసిన డిఎస్పీ భార్గవి..



**కోసిగి, డిసెంబరు 13, ప్రభాతవార్త :** ఇటీవల కాలంలో రోడ్డు ప్రమదాలు పెరుగుతున్న నేపథ్యంలో ద్విచక్ర వాహనదారులు ఎక్కువగా గాయపడటం, ప్రాణాలు కోల్పోవడం వంటివి జరుగుతుండడంతో రోడ్డు ప్రమాదాల తగ్గింపునే ప్రధాన లక్ష్యంగా తీసుకోవడం జరిగిందని ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి తెలియజేసారు.. శనివారం డిఎస్పీ భార్గవి కోసిగి పోలీసు సర్కిల్‌ను వార్షిక తనిఖీ చేపట్టారు.. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మంజునాథ్, ఎస్ఐ రమేష్‌రెడ్డిలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డిఎస్పీ భార్గవి మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వాహనాలతనిఖీలలో భాగంగా పలు వాహన దారులపై జరిమాన విధించడం జరుగుతోంద న్నారు.. అయితే మా లక్ష్యం జరిమాన కాదనిప్రమాదాలు నివారించడమేనన్నారు.. హెల్మెట్ మా కోసం కాదని, వాహనదారుల కుటుంబాల కోసమేనన్నారు.. చిన్న జాగ్రత్త పెద్దప్రమాదాన్ని తప్పిస్తుందని, ప్రాణాలకు మించినది ఏదీ లేదన్నారు.. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్‌నియమాల ప్రాధాన్యం, ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. స్కూళ్లు, కళాశాలలు, ఫ్యాక్టరీలు, పెట్రోల్ బంకులల్లో ప్రత్యేక సదస్సులు నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.. రాంగ్ రూట్‌లో ప్రయాణించే ప్రమాదాలపై చైతన్యం పెంపొందిస్తున్నామన్నారు.. రోడ్డు ప్రమాదా ప్రాంతాలలో పరిశీలన చేపట్టి అక్కడ అవసరమైన బారికేడ్లను, హెచ్చరిక బోర్డులను, సిగ్నల్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.. ముఖ్యంగా ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేసారు.. ఎమ్మిగనూరు డివిజన్ పరిధిలోనిపోలీసులు ప్రజల ప్రాణ భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్నారని రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు కూడా భాగస్వామ్యంకావాలని ఆమె కోరారు.. అనంతరం సర్కిల్ స్టేషన్‌ల పరిధిలోని వివిధ నేరాలు, ఛోరీల, అసాంఘీక కార్యాకలాపాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు... ఇందులో కోసిగి పోలీసు స్టేషన్ సిబ్బంది, డిఎస్పీ సీసీ, తదితరులు పాల్గొన్నారు..

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**వెల్దుర్తి, డిసెంబర్13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామానికి చెందిన దమిడి గాళ్ళ జయరాముడు( 43) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చెరుకులపాడు గ్రామంలో చోటుచేసుకుంది. భార్య కృష్ణవేణి తమ పొలంలో పొగాకు పంట సాగు చేశారు. పొగాకు పంటను కోత కోసి పొలంలోనే ఆకులను కుట్టే నిమగ్నంలో ఉండగా కుమారుడు చూసి తండ్రి ఉరివేసుకున్నాడని తల్లికి చెప్పడంతో ఆమె అక్కడి నుండి వచ్చి వాకిల్లను తెరచి చూడగా అప్పటికే జయరాముడు సీలింగ్ కు ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించాడు, మృతునికి భార్య కృష్ణవేణి, ఇద్దరు కుమారులు బలరాముడుకు పెళ్లి అయ్యింది. చిన్న కుమారుడు యుగంధర్ ఉన్నారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు

## అదుపు తప్పి ఇసుక ట్రాక్టర్ బోల్తా..

**- ప్రాణాలతో బయటపడ్డ సాగునీటి సంఘం చైర్మన్**



**మంత్రాలయం, డిసెంబరు 13, ప్రభాతవార్త;** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కల్లుదేవకుంట గ్రామ సమీపంలో శనివారం ఓ ఇసుక ట్రాక్టర్ జాతీయ రహదారిపై అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ఇంజన్ పూర్తిగా ధ్వంసం కాగా, సాగునీటి సంఘం చైర్మన్ ప్రాణాలతో బయటపడ్డాడు. వివరాల మేరకు.. సూగూరు గ్రామానికి చెందిన నరసింహులు మంత్రాలయం తుంగభద్ర నది నుంచి తన ట్రాక్టర్‌లో ఇసుకను అక్రమంగా ఎమ్మిగనూరులో విక్రయించి తిరిగి తన స్వగ్రామానికి వెళ్తుండగా ఒక్కసారిగా ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డుకు ఉన్న వంతెనను బలంగా ఢీకొంది. ఈ ఘటనలో ట్రాక్టర్ ఇంజిన్ నుజ్జునుజ్జయ్యింది. దీంతో సుమారు రూ.2 లక్షలు నష్టం వాటిల్లింది. రోడ్డుపై బోల్తా పడిన ట్రాక్టర్‌ను జేసీబీ సాయంతో పక్కకు జరిపించారు. అయితే నరసింహులకు స్వల్ప గాయాలు కావడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. మంత్రాలయం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రుద్రవరం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన డిఎస్పీ ప్రమోద్



**రుద్రవరం, డిసెంబరు 13, ప్రభాతవార్త.ః** మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్ శనివారం తనిఖీచేశారు. ఇందులో భాగంగా స్టేషన్‌లోని పలు రికార్డులను, కేసులను పరిశీలించి పలుసూచనలు చేసి సిబ్బందితో మాటా ్లడుతూ మెరుగైన పోలిసింగ్ చేయాలని బాధితులకు సత్వరన్యాయం చేయాలని బీట్ వ్యవస ్థను పటిష్టం చేయాలని మొదలైన జాగ్రత్తలు సిబ్బందికి ఆయన సూచించారు. నేరస్థులపై కఠినంగా వ్యవహారించాలన్నారు. గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే అకతాయిపై సిబ్బంది నిఘా వేసి ఉంచాలన్నారు. రాత్రి సమయాల్లో గస్తీ ముమ్మరం చేయాలని, పెండింగ్ కేసులు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ అవరణలో పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈకార్య క్రమంలో సిరివెళ్ళ సిఐ దస్తగిరిబాబు, ఎస్ఐ మహమ్మద్ రఫీ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## న్యాయవాదిని పరామర్శించిన బైరెడ్డి సిద్దార్థరెడ్డి

**నందికొట్కూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త:** నందికొట్కూరు పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది వెంకటరాముడు గార్గేయపురం వద్ద ఈ నెల 11వ తేదీన ధ్వీచక్రాహనంపై వస్తూ ప్రమాదానికి గురై తీవ్ర గాయాలకు గురి అయ్యాడు. కర్నూలు ప్రభుత్వ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలియడంతో శనివారం వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, కర్నూలు మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ హాస్పటల్ లో పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు.



# నంద్యాలలో అకట్టుకున్న.. బిజెపి బైక్ ర్యాలీ..!



**నంద్యాల, డిసెంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల పట్టణంలో బిజెపి చేపట్టిన బైక్ ర్యాలీ విజయవంతం అయింది. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో బైకుర్యాలీ నిర్వహించారు. భారత రత్న అటల్ బిహారి వాజ్‌పాయ్ విగ్రహ ప్రతిష్ట సందర ్భంగా అభిమానులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ రైతునగర్ వద్దకు చేరుకోగానే వందలాది వాహనాల నడుమ బైక్ ర్యాలీ అట్టహాసంగా జరిగింది. రైతునగర్ నుంచి ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుంచి సభాస్థలి వరకు ర్యాలీ ఉత్సాహంగా జరిగింది. బిజెపి, జనసేన, తెలుగుదేశం కార్యకర్తలు భారీగా ర్యాలీలో పాల్గొన్నారు. మంత్రికి స్వాగతం పలుకుతూ చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. డప్పువాయిద్యాల మధ్య కోలాటం చేస్తు నేతలు చిందులు తొక్కారు. బారీ ఏర్పాట్లుచేయడంతో కూటమి నేతలు సత్తా చాటుకున్నారు. నంద్యాలలో బిజెపి కార్యక్రమాలతో ఇలా ఉంటాయి అన్న రీతిలో భారీగా ఏర్పాటు చేశారు. అభిరుచి మధులో పేరులో ఉన్నట్లుగా రుచికరమైన భోజనం పెట్టడం విశేషం. గతంలో పురంధేశ్వరి, పివిఎన్ మాధవ్ నంద్యాలకు వచ్చిన సమయంలో సైతం వినూత్నరీతిలో ఎనుగులు, గుర్రాలు విచిత్ర వేష ధర్నాలతో ప్రజలను మంత్రముగ్దులు చేశారు. విగ్రహ ప్రతిష్టతకు సైతం భారీ ఏర్పాట్లు చేసి ఔరా అనిపించుకున్నారు.

# ఏపిమోడల్‌స్కూల్ విద్యార్థులకు నెలకొన్న.. నీటి ఎద్దడి..!


**: తాగునీటి కోసం విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బందులు**
**: ముందు జాగ్రత్తక లేనందున నీటి సమస్యనెలకొంది**



**పగిడ్యాల, డిశంబరు 13, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఉత్నత ఆశయంతో విద్యాభివృద్ధిలో బాగంగా విద్యను అభ్యషిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని వసతులు నెలకొల్పడానికి లక్షలాధిరూపాయలు వెచ్చించి ఏర్పాటు చేయడం జరుగుతుంది. తాగునీటివసతి కల్పించేందుకు బోరువెల్ నీటిసరఫరా కోసం విదు ్యత్‌మోటర్, శుద్ధజలాలను అందించేందుకు ఆర్ఓప్లాంట్‌ను ఏర్పాటు చేస్తునానరు. అయితే వీటినిర్వాహణ సరిగ్గాలేకపోవడంతోపాటు సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేనందున విద్యార్థినీ విద్యార్థులకు తాగునీటి సమస్యనెలకొనడంతో ప్రభుత్వం ఆశయం నీరుగారిపోతుంది. స్థానిక ఏపి మోడల్‌స్కూల్‌లో నీటిఎద్దడి నెలకొంది. దీంతో సమీపంలో ఉన్న స్థానిక జిల్లా పరిషత్ బోర్‌వెల్‌ను తాగునీటి కోసం ఆశ్రయించారు. ఏపి మోడల్‌స్కూల్‌లో దాదాపు 640మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యను అభ్యషిస్తున్నారు. శనివారం ఏపి మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు తాగునీటి కోసం భోజనం చేసిన అనంతరం ప్లేట్స్‌తీసుకుని బోరును ఆశ్రయించారు. ఈనేపథ్యంలో స్థానిక జెడ్పీపాఠశాల విద్యార్థులకు కూడా నీటి సమస్య నెలకొనడంతో ఆదే బోర్‌ను ఆశ్రయించారు. దీంతో విద్యార్థినీవిద్యార్థుల సంఖ్య ఎక్కువ కావడంతో ప్లేట్స్ శుభ్రంచేసుకోవడంతోపాటు తాగునీటి కోసం చాలా ఇబ్బందులకు గురయ్యారు. శనివారం విద్యుత్ శాఖ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా వేళలు మార్పుచేయడంతో ముందు జాగ్రత్తగా ఏపి మోడల్‌స్కూల్ స్కూల్, స్థానిక జెడ్పీపాఠశాల సిబ్బంది నీటిని ట్యాంకులకు నింపని కారణంగా నీటిఎద్దడి నెలకొందిదీంతో విద్యార్థినీ, విద్యార్థులుత్రాగునీటి కోసం సతమతమయ్యారు. విద్యార్థినీ విద్యార్థులకు ఇబ్బందిలేకుండా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తగా ట్యాంకులలో నీటిని నిల్వచేసుకోవాలసిన బాధ్యత ఎంతైనావుందనీ పలువురు కోరుతున్నారు.

# మొక్కజొన్న ధాన్యానికి మద్దతు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**- స్థానికసంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి..**
**- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి**



**పాములపాడు, డిసెంబరు 13, ప్రభాతవార్తః** మొక్కజొన్న ధాన్యానికి మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమయిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి విమర్శించారు. శనివారం ఆత్మకూరులో ఓ వివవాహ వేడుకలకు బైరెడ్డి సిదార్థరెడ్డి పాల్గొని పాములపాడు మండల కేంద్రంలో వైసీపీ కార్యకర్తల సమావేశం వైసీపీ మండల కన్వీనర్ టి నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో బైరెడ్డి సిద్దార్థరెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతిగ్రామంలో రిజర్వేషన్‌కు అనుగుణంగా పార్టీ అభ్యర్థులను ఎంపికచేసుకోవాలని సూచనలు చేశారు. ప్రభుత్వం రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయిందని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈకార్య క్రమంలో మాజీ సొసైటి చైర్మన్లు గడ్డం కృష్ణారెడ్డి, వెంకటస్వామి, సర ్పంచ్ చంద్రారెడ్డి, ఎంపిటిసి సురేష్, నాయకులు వెంకటేశ్వర్లు, మాలిక్ బాష, మహానందిరెడ్డి, శివలింగం, గోపాల్, కిరణ్‌కుమార్, బాలు నాయక్, పుల్లయ్య, స్వామిదాసు, ఓబన్నగౌడ్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# జాతీయలోక్ అదాలత్“ లో కేసులు పరిష్కారం

**కర్నూలు లీగల్ , డిసెంబర్ 13, ప్రభాతవార్త ;** రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి గారైన జి. కబర్థి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలలో 19577 కేసులు పరిష్కారం అయ్యాయి. 197 మోటార్ ఆక్సిడెంట్ కేసులలో 6,34,62,000/ బాధితులకు నష్టపరిహారంగా ఇన్సూరెన్స్ కంపెనీల నుండి ఇప్పించడం జరిగినది. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ మొత్తం రెండు జిల్లాల్లో 28 బెంచీలను ఏర్పాటు చేసి 284 సివిల్ కేసులు, 197 మోటార్ యాక్సిడెంట్ కేసులు, 19096 క్రిమినల్ కేసులను పరిష్కరించామని తెలిపారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, ఆరవ అదనపు జిల్లా జడ్జి వాసు, ఏడవ అదనపు జిల్లా జడ్జి లక్ష్మి రాజ్యం, కర్నూలు బార్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, రిటైర్డ్ అదనపు జిల్లా జడ్జి లక్ష్మినరసింహారెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మల్లేశ్వరి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సరోజనమ్మ మరియు జూనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి అనూష, కోర్టుమానిటరింగ్ సి ఐ. రామానాయుడు, న్యాయ వాదులు, బ్యాంక్ అధికారులు, బి యస్ యన్ యల్ అధికారులు, పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## వాజ్‌పాయ్ దూరదృష్టి పాలనకు మోథీ సుపరిపాలనకు ప్రజలను మరింత దగ్గరకు



**నంద్యాల, డిసెంబరు 13, ప్రభాతవార్త, ప్రతినిధిః** భారతదేశ అభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన అటల్ బిహారి వాజ్‌పాయ్ దూరదృష్టి పాలనకు ప్రధాని నరేంద్రమోదీ సుపరిపాలనకు ప్రజలను మరింత దగ్గరకు చేసే ఉద్దేశంతో అటల్-మోదీ సుపరిపాలన యాత్ర కొనసాగుతుందని మంత్రులు సత్యకుమార్ యాదవ్, ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్థన్‌రెడి ్డలు పేర్కొన్నారు. శనివారం నంద్యాల గవర్నమెంట్ ఆసుపత్రి సమీపంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజల్లో ఉత్సాహాన్ని, విశ్వాసాన్ని పెంపొందించేలా యాత్ర సాగుతుందన్నారు. కార్యక్రమంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఈసందర్భంగా భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ దేశం అన్నిరంగాల్లో ముందుకు సాగడానికి బలమైన నాయకత్వం ఎంతో కీలకమో వివరించారు. మౌలిక వసతులు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పేదల జీవన ప్రమాణాలు మెరుగు వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. అటల్ జీ చూపిన విలువలు, ప్రధాని మోదీ చేస్తున్న సంస్కరణలు భారతదేశాన్ని స్వావలంబన దిశగా నడిస్తున్నాయని తెలిపారు. నంద్యాల ప్రజల తరుపున ఈయాత్రలో పాల్గొనడం గర్వకారణమన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తు దేశాభివృద్ధికి తోడ్పడడం ప్రతికార్యకర్త బాధ్యత అని భూమా బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. అటల్-మోదీ సూపరిపాలన యాత్ర ప్రజల్లో నమ్మకాన్ని ఆశలను మరింత బలపరుస్తుందని ఈకార్యక్రమం ద్వారా చాటిచెప్పిందన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు రమేష్ నాయుడు, డి విష్ణువర్ధన్‌రెడ్డిలు పాల్గొనడంతో కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత చేకూర్చారు.

## శ్రీఅభయాంజనేయస్వామి ధ్వితీయ వార్షికోత్సవ వేడుకులు

**- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే**



**నందికొట్కూరు(తలముడిపి)డిసెంబరు 13, ప్రభాతవార్త:** మిడుతూరు మండల పరిధిలోని తలముడిపి గ్రామంలోనిఇ చెరువుకట్ట శ్రీ అభయ ఆంజనేయస్వామి ప్రతిష్ట రెంవ వార్షికోత్సవాలను ఆశేష భక్తజనుల మధ్య ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. తలముడిపి గ్రామస్తుడు స్వర్గీయ కుర్వ గొయ్యన్న జ్ఞాపకార్థం వారి భార్య వెంకటేశ్వరమ్మ, కుమారుడు రమణయ్య రూ.50 వేలు విలువ చేసే ఉత్సవ విగ్రహాన్ని బహుకరించారు సాయంత్రం స్వామివారు పల్లకిలో ఆశీనులై ఊరేగింపుగా తిరుగుతు భక్తులకు కనువిందు చేశారు. నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య వార్షికోత్స వేడుకలలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అలయ అర్చకులు, కమిటీ నిర్వాహాలు భీమరావు ఎమ్మెల్యే ను శాలువలు పూలమాలలు వేసి ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ శ్రీనువాసులు మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సుధాకర్, టిడిపి మండల కన్వీనర్లు మాంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, బాలనాగిరెడ్డి, వంగాల శివరామిరెడ్డి, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## గొర్రెల మందపై దూసుకేల్లిన లారి

**: 30 పైగా గోర్రెలు మృతి**

**కర్నూలు సీటీ డిశంబరు 13: ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా గూడూరు మండలంలోని పెంచకలపాడు గ్రామ సమీపంలో శనివారం రాత్రి గోర్రెలు మందపై లారీ దూసుకేల్లడంతో భారీగా నష్టం జరిగింది. ఇవే కాకుండా మరో 25 గోర్రెలు గాయాలు అయ్యాయని ప్రత్యక్ష సాక్షులు తేలిపారు. గోర్రెలు కాపరులు లబోదిబోమంటున్నారు. వివరాలు తెలియాల్సి వుంది

